**నేరము శిక్ష**

*ఢిల్లీ నగరానికి దూరంగా ఆగ్రా హైవేకి దగ్గరగా ఉందా గెస్ట్‌హౌస్. కారు గ్యారేజీలో పార్క్ చేసి గెస్ట్‌హౌస్‌కు చేరుకున్నాడు షాన్. గెస్ట్ హౌస్ తాళం తీస్తుంటే వాచ్‌మెన్ మహమూద్ అక్కడకు చేరుకుని, ''సలాం సాబ్, మీకోసం అన్నీ సిద్ధంగా వుంచాను సాబ్'' అన్నాడు. ''గుడ్! అన్నీ నే చూసుకుంటాలే, ఇక నువ్వెళ్ళొచ్చు'' అంటూ గెస్ట్‌హౌస్‌లోకి అడుగు పెట్టాడు. బెడ్‌రూమ్‌లో బెడ్ నీట్‌గా పరిచి ఉంది. ఫ్రిజ్ తెరిచి చూశాడు. సరుకంతా నిండుగా ఉంది. గడియారం వైపు చూశాడు. రాత్రి తొమ్మిది గంటలు కావస్తోంది. మరో అరగంటలో బ్యూటీఫుల్ డాల్ డాలీ వస్తుంది.*

# ప్రాణాంతక పార్టీ

## ఆదిత్య

డాలీ డార్లింగ్‌తో ఈ రాత్రంతా ఆడుకోవాలి. చిల్డ్ బీర్ మగ్‌లోకి వంపుకుని, ఈలోపు ఫ్రెష్ అవుదామని బాత్‌రూమ్‌లోని బాత్ టబ్‌లోకి చేరాడు షాన్. వెచ్చని నీటిలో జలకాలాడుతుంటే బడలిక అంతా పోయినట్టుగా ఉంది.

ఈరాత్రి పూర్తిగా ఎంజాయ్ చేయాలని ఈ వీకెండ్ కబుర్లు రేపు ఫ్రెండ్స్‌తో చెప్పి ఊరించాలని ఉవ్విళ్ళూరుతున్నాడు షాన్. ఇంతలో కాలింగ్ బెల్ మోగిన శబ్దం వినిపించడంతో టబ్‌లో నుంచి లేచి టర్కీ టవల్ చుట్టుకుని హాల్లోకి వచ్చాడు.

హాల్లోని వ్యక్తినిచూస్తూనే ఉలిక్కిపడ్డాడు షాన్. ''నువ్వా! ఇక్కడికెలా వచ్చావ్?'' అంటున్న షాన్ కళ్ళల్లో భయం తొంగి చూసింది.

హాల్లోని వ్యక్తి ''ఈ భేతాళుడు ఎక్కడికైనా వస్తాడు. నువ్వు ఆకాశంలో వున్నా, పాతాళంలో దాక్కున్నా నిన్ను వెంటాడుతాడు'' అంటూ ముందుకొచ్చాడా ఆగంతకుడు. కొద్ది క్షణాల్లో భయంకరమైన మృత్యుఘోషతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది.

* * *

ఎస్. ఐ. దివాకర్ చోప్రా ఆ హాలుని నిశితంగా పరిశీలిస్తున్నాడు. హాల్లో షాన్ శవం భయంకరంగా వుంది.

వాచ్‌మెన్ మహమూద్‌ను విచారిస్తున్నాడు. ''రాత్రి ఏం జరిగింది..?'' అడిగాడు దివాకర్.

''రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో సార్ వచ్చారు. సాధారణంగా వీకెండ్స్‌లో సార్ ఫ్రెండ్స్‌తో కలిసి వస్తుంటాడు. కాని నిన్న రాత్రి ఒంటరిగానే వచ్చాడు. వస్తూనే నన్ను ఇక్కడి నుంచి వెళ్ళిపొమ్మన్నాడు. నేను సైకిలుపై వెళ్ళిపోయాను. ఈ ఉదయం వచ్చి చూసేసరికి ఈ దారుణం జరిగింది'' చెబుతూ వాపోయాడు.

అప్పుడు గమనించాడు ఎస్. ఐ. దివాకర్. చనిపోయిన షాన్ కుడిచేతి పిడికిట్లో ఓ కాగితం కనిపించింది. దాన్ని విప్పి చూశాడు.

''చెట్టు మీది భేతాళుడు కిందకు దిగాడు'' అని రాసుంది.

శవాన్ని పోస్టుమార్టమ్‌కు పంపించి, షాన్ పిడికిట్లో దొరికిన కాగితాన్ని జాగ్రత్త చేశాడు ఎస్. ఐ. దివాకర్.

* * *

షాన్ పిడికిట్లో దొరికిన కాగితాన్ని మళ్ళీ పరిశీలించారు పోలీసులు. ''చెట్టుమీది భేతాళుడు కిందికి దిగాడు'' అని రాసి వుంది. ఆ చేతివ్రాత ఎడమచేతివ్రాతగా గుర్తించారు. ఆ పొడుపు కథకు అర్థం ఏమిటో విచారించసాగారు.

సరిగ్గా ఇలాంటి సంఘటన ఒకటి పది రోజుల క్రితం జరిగింది. దాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రముఖ బిజినెస్‌మెన్ దీపక్ తన ఆఫీసులో వున్న వేళ ఓ పార్శిల్ వచ్చింది. దాన్ని దీపక్ స్వయంగా విప్పసాగాడు. పార్శిల్ ఇలా విప్పగానే అందులో నుండి ఓ బాణం రివ్వున దూసుకొచ్చి అతని గొంతులో గుచ్చుకుని ప్రాణాలు వదిలాడు. అప్పుడు ఆ బాక్స్‌లో ఓ ఉత్తరం కనిపించింది.

ఆ ఉత్తరంలో ''ముగాంబో నవ్వుతాడు'' అని రాసి వుంది.

షాన్ దగ్గర దొరికిన లెటర్‌లోని రైటింగ్, దీపక్ పార్శిల్‌లో దొరికిన లెటర్ రైటింగ్ ఒక్కరిదిగా గుర్తించారు.

అంటే ఈ రెండు హత్యలకు ఏదో సంబంధం ఉందనిపించింది. అంతేకాదు ఈ రెండు హత్యలు చేసింది ఒక్కరే అన్న నిర్ధారణకొచ్చారు. ఈ వార్తను టీ.వీ.లో ప్రసారం చేశారు.

* * *

డాలీ తీరిగ్గా సోఫాలో కూర్చుని వార్తలు చూస్తోంది. ఫ్లాష్ న్యూస్ అంటూ షాన్ హత్య గురించి చూపిస్తున్నారు.

ఆ వార్త చూస్తూనే ఉలిక్కిపడింది డాలీ. షాన్ గెస్ట్ హౌస్ దగ్గర చూసిన దృశ్యం గుర్తుకొచ్చింది. వెంటనే ఫోన్ అందుకుని ఎస్. ఐ. దివాకర్‌కు ఫోన్ చేసి, వెంటనే రమ్మంది, షాన్ హత్యకు సంబంధించిన వివరాలు చెబుతానని!

దివాకర్ కోసం ఎదురుచూస్తోంది. అప్పుడే కిటికీ నుంచి విసురుగా ఓ కాగితం ఉండవచ్చి తాకింది. భయంతో ఆ కాగితాన్ని విప్పి చూసింది.

''సాలెపురుగు గూటిలో చిక్కావు'' అని రాసుంది. డాలీ భయంగా అటూ, ఇటూ చూసింది. ఎవరూ కనిపించలేదు కాని ఎందుకో ఆమె మనసు కీడును శంకించింది. గడగడా వెళ్ళి తలుపు తీయాలని చూసింది. కాని తలుపు బయటి నుండి గడియ పెట్టబడి వుంది. భయంతో అరవసాగింది డాలీ. ఆమె రోదన అరణ్య రోదనే అయింది.

* * *

ఎస్. ఐ. దివాకర్ డాలీ ఇంటికి చేరుకుని తలుపు తట్టే సరికి భళ్ళున తలుపు తెరుచుకుంది. హాలు మధ్య రక్తపు మడుగులో పడి ఉంది డాలీ. మళ్ళీ డాలీ పిడికిట్లో ''సాలె పురుగు గూటిలో చిక్కావు'' అన్న కాగితం కనిపించింది.

అందులోని వ్రాత కూడా గతంలో దొరికిన కాగి తాల్లోని చేతిరాతలాగే ఉంది. డాలీ శవాన్ని పోస్టుమార్టం కోసం సివిల్ హాస్పిటల్‌కు పంపించారు.

* * *

గౌతమ్ ఓ పార్టీ అటెండ్ అవ్వడానికి ట్రిమ్‌గా తయారవుతున్నారు. అది అన్ని పార్టీల్లాంటి సాధారణ పార్టీ కాదు. ఆడా, మగా, అందరూ ముఖాలకు మాస్కులు తగిలించుకుని ఒళ్ళెరగకుండా డాన్స్ చేస్తారు.

తమతో వచ్చిన వాళ్ళను పక్కనే ఉన్న రూముల్లోకి తీసుకెళ్ళి ఎంజాయ్ చేస్తారు. అందుకే గౌతమ్ హుషారుగా ఉన్నాడు. అద్దం ముందు నిల్చుని ముఖానికి డ్రాకులా మాస్క్ తగిలించుకుని చూసుకున్నాడు. ''అమ్మో..'' అనుకున్నాడు. తన ప్రతిబింబం తనకే భయం గొలిపేలాగుంది.





## రూటు మార్చిన ఊర్మిళ

ఊర్మిళ పేరు చెప్పగానే గాయం, అనగనగా ఒకరోజు, రంగేలి చిత్రాలు కళ్లముందు కదలాడతాయి. ఆ సినిమాలలో ఆమె నటన కన్నా ఆమె అందాలే ప్రేక్షకుల్ని ఎక్కువగా ఆకట్టుకున్నాయన్న విషయం అందరూ అంగీకరించేదే! ఇప్పటి వరకూ షూటింగ్‌లలో బిజీబిజీగా వున్న ఆమె ఇప్పుడు తన రూట్‌ను మార్చిందంటున్నారు. అనుకోవడమే కాదు నిజంగానే రూటు మార్చేసింది. షూటింగ్‌ల కన్నా స్టేజి షోలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. స్టేజిషోలో ఊర్మిళను తలుచుకోగానే యువతను ఆకట్టుకునే ఆమె డ్యాన్స్‌లే కళ్లముందు కదలాడతాయి. సినిమాలోనూ డ్యాన్సులే కదా చేసింది అని కూడా అనుకుందో ఏమో ఏకంగా పాడడం మొదలుపెట్టింది. ఇటీవల జరిగిన షోలో ఆమె పాడిన పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చిందంటున్నారు. ఇక నటనకి ఫుల్‌స్టాప్ పెట్టేసి పాడడం వైపు దృష్టి సారించవచ్చు అని ఆమె అభిమానులు అంటున్నారు. బెస్టాఫ్ లక్ ఊర్మిళా!

ఇంతలో ఫోన్ మోగింది. ''హాయ్ డార్లింగ్'' అంటూ హస్కీ వాయిస్ వినిపించింది.

''హాయ్.. మల్లికా! రెడీయా! ఇంతకీ నువ్వే వేషం వేసుకుంటున్నావు? '' ఆత్రంగా అడిగాడు గౌతమ్.

''సస్పెన్స్.. ఆ పార్టీలోనే నువ్వు నన్ను క్యాచ్ చేయాలి. అంత వరకు ఈ చిన్న గిఫ్ట్..'' ఫోన్‌లోనే ముద్దు అందించింది మల్లిక.

ఆ గాలి ముద్దుకే మురిసిపోయాడు గౌతమ్. గబగబా మల్లిక తనను గుర్తించాలని 'చార్లి ఫెర్ఫ్యూమ్' ఘాటుగా స్ప్రే చేసుకుని కారు తాళాలు తీసుకుని రూమ్‌లో నుంచి బయటకు నడిచాడు. అతను బయటడోర్ లాక్ చేస్తున్నాడు. సరిగ్గా అప్పుడే ఓ ఫ్యాక్స్ వచ్చింది.

''డ్రాకులా ఈ రోజే లేచాడు'' అని ఉంది.

గౌతమ్ గాని ఆ మెసేజ్ చూసుకుని ఉంటే ఓ ప్రమాదం నుంచి తప్పించుకుని ఉండేవాడు.

* * *

ఎస్. ఐ. దివాకర్ తన పరిశోధనలో హత్యకు గురైన షాన్, దీపక్, డాలీల వివరాలు సేకరించాడు.

షాన్, దీపక్, గౌతమ్‌లు కలిసి ఓ ఫిలిం ఇనిస్టిట్యూట్ నడుపుతుండేవారు. అందులో చేరిన వాళ్ళు పెద్ద స్టార్స్ అవుతారని ప్రచారం చేశారు. ఎంతో మంది యువతీ యువకులు అందులో చేరారు. అందులో చేరిన అంజలి అనే అమ్మాయి నెలరోజు క్రితం మిస్సయిందని అంధేరి పోలీస్ స్టేషన్‌లో కేసు కూడా నమోదయింది.

ఆ తరువాత హఠాత్తుగా ఆ ఇనిస్టిట్యూట్ మూసేయడం జరిగింది. ఆ రోజు నుండి అంజలి ఆచూకీ తెలియలేదు. దివాకర్ చోప్రా కంప్లయింట్ ఇచ్చిన వ్యక్తి గురించి ఆరా తీశాడు. అతని పేరు ఆనంద్ అని తెలిసింది.

జుహులోని అతని ఫ్లాట్‌కు వెళ్ళాడు దివాకర్.

* * *

బ్యాంక్వెట్ హాల్లో పార్టీ ప్రారంభమైంది. థౌజండ్ వాట్స్ హోరెత్తించే మ్యూజిక్, కళ్ళు మిరిమిట్లు గొలిపే డిస్కో లైట్స్‌తో అక్కడి వాతావరణం ఉల్లాసభరితంగా ఉంది.

గౌతమ్ డ్రాకులా వేషంలో కోరపళ్ళతో భయంకరంగా ఉన్నాడు. మ్యూజిక్‌కు అనుగుణంగా డ్యాన్స్ చేస్తున్నాడే గాని అతని దృష్టి మాత్రం మల్లికను వెదుకుతోంది. అక్కడ అందరూ రకరకాల మాస్కులు ధరించారు. మమ్మీ, స్పైడర్‌మేన్, బ్యాట్‌మెన్, నాగిన్, డ్రాకులా, సూపర్‌మెన్ ముగాండో వేషాల్లో వున్నారు. గౌతమ్ నాగిన్ వేషంలో వున్న వ్యక్తి దగ్గరకొచ్చి 'చార్లి ఫెర్ఫ్యూమ్' వాసన నాసికకు తగలగానే ''హాయ్..మల్లిక.'' అంటు చెయ్యి పట్టుకున్నాడు గౌతమ్.

ఆ వ్యక్తి కూడా మారు మాట్లాడకుండా గౌతమ్ వెంట నడిచింది. ఇద్దరు హాలు బయటకు వెళ్ళారు.

పావుగంట తర్వాత గౌతమ్ కేక వినిపించింది. అందరూ ఉలిక్కిపడి గబగబా హాలు బయటనే ఉన్న రూమ్ నెంబర్ నూట ఒక్కటిలోకి వెళ్ళి చూశారు.

అక్కడ సోఫాలో గౌతమ్ నిర్జీవంగా పడి వున్నాడు. అతని పిడికిట్లో 'నాగిని కాటేసింది' అన్న కాగితం ఉంది. అక్కడికి చేరుకున్న ఎస్. ఐ. దివాకర్ గౌతమ్ శవాన్ని స్వాధీనం చేసుకున్నాడు.

అక్కడ పార్టీలో ఉన్న వాళ్ళందర్నీ ఎవ్వరూ వెళ్ళొద్దనీ ఆదేశించాడు. ఇంతలో నిర్వాహకులు ఈ పార్టీనంతా కెమెరాలో రికార్డు చేశారని చెప్పారు.

ఆ క్యాసెట్ ప్లే చేసి చూడసాగారు. డ్రాకులా వేషంలో ఉన్న గౌతమ్ నాగిన్ వేషధారితో వెళ్ళడం కనిపించింది. బాగా క్లోజప్‌లో చూస్తుంటే అందులో ఓ దృశ్యం ఎస్.ఐ. దివాకర్‌ను ఆకర్షించింది.

వెంటనే నాగిన్ వేషధారి కోసం వెదకసాగారు. ఎక్కడా కనిపించలేదు.

మళ్ళీ వీడియో టేప్ చూశాడు. పార్టీ మధ్యలో ప్రవేశించిన భేతాళ్ వేషధారిని నిశితంగా పరిశీలించాడు దివాకర్.

వెంటనే అక్కడే గుంపులో నిల్చున్న భేతాళ్ వేషధారి దగ్గరికెళ్ళి, ''మిస్టర్ ఆనంద్! యూ ఆర్ అండర్ అరెస్ట్'' అనేసరికి అందరూ ఉలిక్కిపడ్డారు. ఆనంద్ కూడా తన మాస్క్ తొలగించి తలొంచుకుని నిలబడ్డాడు.

''ఎస్.ఐ. గారు నన్ను అరెస్ట్ చేయండి. నా ప్రియురాలు అంజలికి సినిమాలో వేషం ఇప్పిస్తామని ఆశపెట్టి షూటింగ్‌కని తీసుకెళ్ళి షాన్, దీపక్, గౌతమ్‌లు మానభంగం చేశారు. ఆ అవమానం తట్టుకోలేక తను ఆత్మహత్య చేసుకుంది. అందుకే ఆ దుర్మార్గులపై పగబట్టాను. ఈ రోజు గౌతమ్‌ను అంతం చేశాను. నా అంజలి ఆత్మకు శాంతి చేకూర్చాను. ఎవరికీ అనుమానం రాకుండా ఎంతో పకడ్బందీగా ఈ హత్యలు చేశా. నన్నెలా గుర్తించారు?'' అడిగాడు ఆనంద్.

''వీడియో రికార్డింగ్‌లో నాగిన్ వేషంలో ఉన్న నీ కుడివేలికి 'ఏ' అక్షరం ఉన్న ఉంగరం ఉంది. మళ్ళీ భేతాళ్ వేషంలో ప్రవేశించిన నీ కుడివేలికి అదే ఉంగరం కనిపించింది'' అని వివరించాడు దివాకర్. ఆనంద్‌ను అరెస్ట్ చేశాడు.

★